GV MALL®
shop & celebrate
TELANGANA | ANDHRAPRADESH | KARNATAKA

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్మార్ట్ ఎడిషన్
Evening 6PM

సంపుటి (Volume): 1 + సంచిక (Issue): 122+ Published From: నంద్యాల (Nandyal) + పేజీలు 3 +https:www.prajarepublic.com + వెల - 1/- | శనివారం 07 డిసెంబర్ 2024

RNI No: APTEL/2023/87888 | Andhrapradesh, Telangana, Kurnool, Vijayawada, Vishakapatnam, Tirupati, Ananthapuram, Rajamahedravaram, Guntur, Nellore, Srikakulam, Thadepallegudem, Kadapa, Ongole

## విద్యార్థులతో ముచ్చటించిన చంద్రబాబు, పవన్..

**ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు.**



బాపట్ల, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): ఏపీ రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజున శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాన్ని నిర్వహిస్తున్నారు. దేశంలో పెద్ద రాష్ట్రాల్లో ఈ సా-్ధయిలో సమావేశం నిర్వహించడం ఇదే మొదటిసారి. రాష్ట్రవ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. బాపట్ల పురపాలక ఉన్నత పా-ఠశాలలో కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలు పరిశీలించారు. తర్వాత తల్లిదండ్రులు, పూర్వవిద్యార్థుల సూచనలు, సలహాలు విన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు, తల్లిదండ్రుల సహపంక్తి భోజనాలకు 23 ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ పిల్లలతో కలిసి భోజనం చేయనున్నారు.

## పార్కులో ప్రమాదం ..మృతుడి కుటుంబానికి రూ.2,600 కోట్ల పరిహారం

**2022లో ఓ పార్క్‌ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి మృతిచెందిన బాలుడి కుటుంబానికి రూ.2,624 కోట్లు నష్టపరిహారం ఇవ్వాలని కోర్టు తీర్పునిచ్చింది.**



డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): అమెరికాలోని ఓర్లాండ్ లోని ఓ పార్క్ ఫ్రీ పాల్ టవర్ నుంచి పడి ఓ బాలుడు మృతి చెందాడు. ఈ కేసుకు సంబంధించి ఫ్లోరిడా (లోని న్యాయస్థానం సంచలనమైన తీర్పునిచ్చింది. మృతుడి కుటుంబానికి రూ.2,624 కోట్లు ఇవ్వాలని ఆదేశించింది.టైర్ సాంప్సన్ (14) అనే బాలుడు 2022లో తన ఫుట్బాల్ టీమ్తో కలిసి ఐకాన్ పార్క్ కు వెళ్లాడు. ఆ సమయంలో ఫ్రీ పాల్ టవర్ ఎక్కాడు. ఒక రైడ్లో 129 కిలోగ్రాముల బరువు మాత్రమే టవర్ మోయగలదు. అయితే, సాంప్సన్ బరువు 173 కిలో గ్రాములు. బరువు ఎక్కువగా ఉన్నప్పటికీ సిబ్బంది ఆ బాలుడిని రైడు వెళ్లేందుకు అనుమతించారు. అయితే రైడ్ సమయంలో సాంప్సన్ పెట్టుకున్న సీటుబెల్టు ఊడిపోవడంతో అతడు 70 అడుగుల దూరంలో ఎగిరిపడి ప్రాణాలు కోల్పోయాడు.ఈక్రమంలోనే బాధితులు ఫ్లోరిడాలోని న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. 'కార్పొరేషన్ల నిర్లక్ష్యం వల్లే సాంప్సన్ మృతి చెందారు. రైడ్కు సంబంధించిన తయారీదారులు ప్రయాణికుల భద్రత కంటే లాభాల మీదనే దృష్టిసారించారు. అందువల్లే ఓ బాలుడు మృతి చెందాడు. దీనికి తగిన పరిణామాలు వారు ఎదు-ర్కోవాలి' అని బాధితుల తరపు న్యాయవాదులు వాదించారు.విచారణ జరిపిన న్యాయస్థానం తాజాగా తీర్పును వెలువరించింది. మృతుడి కుటుంబసభ్యులకు 310 మిలియన్ డాలర్లు (2,624 కోట్లు) పరిహారం ఇవ్వాలని ఆదేశించింది. కార్పొరేషన్ల భద్రత విషయంలో జవాబుదారీతనం తీసుకురావాలనే ఈ తీర్పునిస్తున్నట్లు అందులో వెల్లడించింది. దీంతో రైడ్ తయారీ, నిర్వాహక సిబ్బంది మృతుడి తల్లిదండ్రులకు ఒక్కొక్కరికి 155 మిలియన్ డాలర్లు (రూ.1,312 కోట్లు) చొప్పున అందించనున్నారు.

## నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే నాకు స్ఫూర్తి : సీఎం రేవంత్రెడ్డి

**తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు చేశారు.**



హైదరాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): తెలంగాణలో కాంగ్రెస్ పాలనకు ఏడాది పూర్తయిన సందర్భంగా సీఎం రేవంత్రెడ్డి 'ఎక్స్'లో ఆసక్తికర పోస్టు చేశారు. పోరాటాలు, ఉద్యమాలు, త్యాగాలు, ఆత్మబలిదానాలు, ఆకాంక్షలు, ఆశయాలను అన్నింటినీ కలిపి వీలునామాగా రాసి డిసెంబర్ 7, 2023 నాడు తెలంగాణ తన చేతుల్లో పెట్టిందన్నారు. వారసత్వాన్ని సగర్వంగా, సమున్నతంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతను రాష్ట్రం అప్పగించిందని చెప్పారు. "ఆ క్షణం నుంచి జన సేవకుడిగా, ప్రజా సంక్షేమ శ్రామికుడిగా.. మదిలో, విధిలో, నిర్ణయాల జడిలో.. సకల జనహితమే పరమావధిగా.. జాతి ఆత్మగౌరవమే ప్రాధాన్యతగా..సహచరుల సహకారంతో.. జనహితుల ప్రోత్సాహంతో..విమర్శలను సహిస్తూ.. ద్వేషాలను ఎదిరిస్తూ.. స్వేచ్ఛకు రెక్కలు తొడిగి.. ప్రజాస్వామ్యానికి రెడ్ కార్పెట్ పరిచి..అవనిపై అగ్ర భాగాన తెలంగాణను నిలిపేందుకు..గొప్ప లక్ష్యాల వైపు నడుస్తూ.. నాలుగు కోట్ల ఆశయాలను నడిపిస్తూ..నిరంతరం జ్వలించే ఈ మట్టి చైతన్యమే స్ఫూర్తిగా...విరామం ఎరగక విశ్రాంతి కోరక ముందుకు సాగిపోతున్నాను.ఏడాది ప్రజాపాలనలో ఎంతో సంతృప్తి...సమస్త ప్రజల ఆకాంక్షలు సంపూర్ణంగా నెరవేర్చడమే నా సంప్రాప్తి" అని రేవంత్రెడ్డి పోస్టు చేశారు.

## తెలంగాణతల్లి రూపం మార్చడంపై హైకోర్టులో పిటిషన్

**సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది.**



హైదరాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): సచివాలయంలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో పిల్ దాఖలైంది. విగ్రహ ప్రతిష్ఠ నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జూలూరు గౌరీశంకర్ పిటిషన్ దాఖలు చేశారు. విగ్రహం రూపం మార్చడం వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషన్లో పేర్కొన్నారు. గౌరీ శంకర్ దాఖలు చేసిన పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు సమాచారం. సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఆవిష్కరించనున్న విషయం తెలిసిందే.

## కడప మున్సిపల్ హైస్కూల్‌ను పవన్

డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): మరోవైపు కడప మున్సిపల్ హైస్కూల్‌నుఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వచ్చారు. ఆయనకు అధికారులు ఘనస్వాగతం పలికారు. విద్యార్థులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.



## ప్రజాపాలన విజయోత్సవాలు .. గవర్నర్, కేసీఆర్, కిషన్రెడ్డికి ఆహ్వానం

**ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, భారాస అధినేత కేసీఆర్ను ప్రభుత్వం ఆహ్వానించింది.**



హైదరాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, భారాస అధినేత కేసీఆర్ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్భవన్లో గవర్నర్ను, దిల్కుషా అతిథిగృహంలో కిషన్రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

## నీటి సమస్య తీర్చి మిమ్మల్ని ఆదుకుంటా..: పవన్ కల్యాణ్

**చదువుల నేల రాయలసీమకు తానొచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.**



కడప, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): చదువుల నేల రాయలసీమకు తానొచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. అత్యధికంగా లైబ్రరీలు ఉన్న ప్రాంతం ఇది అని పేర్కొన్నారు. కడప మున్సిపల్ హైస్కూల్లో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మెగా సమావేశంలో ఆయన మాట్లాడారు. "అన్నమయ్య, వేమన, పుట్టపర్తి నారాయణాచార్యులు, కేవీ రెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయుల నేల ఇది. రాయలసీమ అంటే వెనకబాటు కాదు.. అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం.2014-19 సంవత్సరంలో ఉద్దానం సమస్యను బయటకు తీసుకొచ్చా. ఆనాటి సీఎం చంద్రబాబు రూ.61 కోట్లతో ఉద్దానం ప్రా-జెక్టును ముందుకు తీసుకెళ్లారు. కడపలో ఇంత నీటి సమస్య ఉందని నేను అనుకోలేదు. ఈ ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయినందున సమస్యలు తీరిపోయి ఉంటాయనుకున్నా. పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ.45 కోట్లు ఇచ్చాం. తాగునీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. నీటి సమస్యను తీర్చి ఇక్కడి ప్రజలను ఆదుకుంటానని మాట ఇస్తున్నా.సమాజానికి సరైన చదువు ఇవ్వకపోతే అభివృద్ధి దిశగా వెళ్లదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. పిల్లలతో చర్చిస్తేనే అన్ని విషయాలు మనకు తెలుస్తాయి. ఇటీవల విద్యార్థులు తిరగబడి టీచర్పై దాడి చేసిన ఘటన చూశాం. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు కూడా బాధ్యతగా ఉండాలి. ఎక్కడ తప్పు జరిగినా ముందుగానే చర్చించుకోవాలి. సమస్య పరిష్కారానికి చర్చించుకోవడం చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ చెప్పారు.

## డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలి : చంద్రబాబు

**తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు.**



బాపట్ల , డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): పిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు సూచించారు. బాపట్ల పురపాలక ఉన్నత పా-ఠశాలలో జరిగిన మెగా పేరెంట్స్- టీచర్స్ మీట్ కార్యక్రమంలో మంత్రి లోకేశ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో సీఎం ముచ్చటించడంతో పాటు వారి ప్రగతి నివేదికలుసరిశీలించారు."పిల్లల చదువును తల్లిదండ్రులు పర్యవేక్షించాలి. వారు స్మార్ట్ఫోన్లకు బానిసలు కాకుండా చూసుకోవాలి. డ్రగ్స్ వ్యసనానికి విద్యార్థులు దూరంగా ఉండాలి. మానవ సంబంధాలను మాదక ద్రవ్యాలు నాశనం చేస్తాయి. రాష్ట్రంలో ఈగల్ పేరుతో డ్రగ్స్ నిరోధక వ్యవస్థను ఏర్పాటు చేశాం. ఈ రక్కసిని కర్కశంగా అణచివేస్తాం. డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాలల నుంచే ప్రారంభం కావాలి" అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఇండియా కూటమి చీఫ్ గా మమత ..?విపక్షంలో భిన్న స్వరాలు

**ప్రతిపక్ష 'ఇండియా' కూటమికి పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ నేతృత్వం వహించడం పై భాగస్వామ్య పార్టీల నుంచి భిన్న అభిప్రాయాలు వెలువడుతున్నాయి.**



దిల్లీ, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్): కేంద్రంలోని ఎన్డీయే కూటమి ఓటమే లక్ష్యంగా ఏర్పడిన 'ఇండియా' కూటమిలో లుకలుకలు బయటపడుతున్నాయి. అవకాశం వస్తే ప్రతిపక్ష కూటమికి తాను సమర్థంగా నేతృత్వం వహిస్తానని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రకటించడంపై విపక్షంలో భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. దీదీకి ఆ బాధ్యతలు అప్పగించడంపై కాంగ్రెస్ నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. మరోవైపు.. ఆమెకు సమాజ్వాదీ పార్టీ, శివసేన (యూబీటీ) నేతలు మద్దతు తెలుపుతున్నారు. దీంతో కూటమిలో గందరగోళ వాతావరణం నెలకొంది.

# వివేకా పీఏ కృష్ణారెడ్డి ఫిర్యాదు .. మరోసారి ప్రారంభమైన విచారణ


మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఆయన పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది.




**పులివెందుల, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య కేసులో ఆయన పీఏ కృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. కృష్ణారెడ్డి ఫిర్యాదు మేరకు గత ఏడాది డిసెంబర్ 15న వివేకా కుమార్తె సునీత, రాజశేఖర్ రెడ్డి, సీబీఐ ఎస్పీ రాంసింగ్పై పులివెందుల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును తిరిగి విచారణ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో.. పులివెందుల పోలీసులు మరోసారి విచారణ విచారణకు రావాలని డీఎస్పీ మురళీ నాయక్ పలువురికి ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో శనివారం ఆరుగురు సాక్షులు విచారణకు వచ్చారు. సురేంద్రనాథ్ రెడ్డి, న్యాయవాది ఓబుల్రెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాజేశు కుమార్ రెడ్డి, భరత్ యాదవ్, వీఆర్వో మహేశ్వ-రరెడ్డి డీఎస్పీ ముందు హాజరయ్యారు. మరోవైపు వివేకా పీఏ కృష్ణారెడ్డి పులివెందుల డీఎస్పీ కార్యాలయానికి వెళ్లారు.

# ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోండి విద్యుత్ శాఖ

## ఏఈ ప్రభాకర్ రెడ్డి



**మహానంది, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** బీ ప్రతి విద్యుత్ వినియోగదారుడు ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహానంది విద్యుత్ శాఖ ఏఈ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మహానంది మండలంలోని, మసీదుపురం, సీతారామపురం, గోపవరం, గాజులపల్లి గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సౌర విద్యుత్ వాడడం వల్ల 300 యూనిట్ల వరకు విద్యుత్ ఛార్జీలు మినహాయింపు ఉంటుందన్నారు. ఈ పథకం 2023-24 సంవత్సరం నుండి 2026-2027 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలంటే, పీఎం సూర్య ఘర్ యోజన స్కీం అఫీషియల్ వెబ్సైట్లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే ఇల్లు దరఖాస్తుదారుని పేరు మీద ఉండాలని, విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు దారుని పేరు మీదనే ఉండాలన్నారు. ఈ స్కీమ్ లో భాగంగా ఇంటిపై ఏర్పాటు చేసుకునే, సోలార్ సిస్టం ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్ లో మొదటి 300 యూనిట్లు లబ్ధిదారులు ఉచితంగా వాడుకోవచ్చుని, మూడు కిలోవాట్ల సౌర విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయడానికి 2.20 లక్షలు ఖర్చు అవుతుందని 78 వేల రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఒక కిలో వాట్ నుండి 10 కిలో వాట్ల వరకు సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ప్రభుత్వం మాత్రం మూడు కిలోవాట్లకు మించి చేసుకున్న సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకున్న గరిష్టంగా 78,000 మాత్రమే సబ్సిడీ వినియోగదారునికి చెల్లించడం జరుగుతుందన్నారు. ఇంటి పైకప్పులపై సౌర పలకాలను ఏర్పాటు చేసుకొని విద్యుత్ ను ఆదా చేసుకోవాలన్నారు. సొంత గృహం కలిగిన ప్రతి విద్యుత్ వినియోగదారుడు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. పూర్తి వివరాల కోసం దగ్గరలో ఉన్న విద్యుత్ కార్యాలయ అధికారులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో లైనింగ్ ఇన్స్పెక్టర్ల, లైన్మెన్ సుబ్రహ్మణ్యం,విద్యుత్ సిబ్బంది శంకర్, పార్థు, శేఖర్, వేణు, తదితరులు పాల్గొన్నారు

# దేశ భవిష్యత్తుకు బాలికల విద్యనే ఎంతో కీలకం

మండల పరిధిలోని చిలకలదోణ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఎంపీడీవో శోభారాణి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శాంతి సమక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు.

**మంత్రాలయం, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్)** మండల పరిధిలోని చిలకలదోణ గ్రామ శివారులో ఉన్న కస్తూర్బా గాంధీపాఠశాలలో ఎంపీడీవో శోభారాణి ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ శాంతి సమక్షంలో విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శోభ రాణి మాట్లాడుతూ విద్యార్థులను చదువు మధ్యలోనే మాన్పించకుండా పాఠశాలకు పంపించాలని వారికి సూచించారు. ముఖ్యంగా అమ్మాయిల విషయంలో తల్లుల పాత్ర ఎంతో కీలకమైనదని ఆమె అన్నారు. దేశ భవిష్యత్తుకు బాలికల విద్యనే ఎంతో కీలకమని వారిని ప్రోత్సహిస్తే దేశ భవిష్యత్తుకు పయోగపడతారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శాంతి, ఉపాధ్యాయుని బృందం పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో ఉన్నత శిఖరాలకు ఎదగాలి

**ఎమ్మిగనూరు , డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్)** తల్లిదండ్రులు విద్యార్థులు సమష్టిగా కృషి చేస్తే విద్యార్థులకు బంగారుభవిష్యత్తు అందించవచ్చని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని తల్లిదండ్రుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ.. విద్యార్థులు ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని విద్యాభివృద్ధికి వినియోగిస్తే జీవితంలో ఉన్నతంగా ఎదుగుతారన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలంటే ఉపాధ్యాయులుతో పాటు తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఆంజనేయులు, మధుసూదన్ రావు ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏపీ రాష్ట్రవ్యాప్తంగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశాలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ప్రారంభమయ్యాయి.



**అమరావతి, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా శనివారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల మెగా సమావేశాలు ప్రారంభమయ్యాయి. 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతోంది. ఎలాంటి రాజకీయ ప్రమేయం లేకుండా విద్యాశాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగే కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు , విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరు కానున్నారు. కడప మున్సిపల్ హైస్కూల్కు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రానున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యార్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు జిల్లా నవాబుపేటలోని బీవీఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఒకే రోజున, ఒకే సమయంలో 45 వేల పాఠశాలల్లో ఈ సమావేశాలు నిర్వహించడం గర్వించదగ్గ విషయమన్నారు. పదో తరగతిలో గ్రేస్ మార్కులతో పాసైన తాను.. డిగ్రీ పీజీలో గోల్డ్ మెడల్ సాధించడానికి గురువులే కారణమని చెప్పారు. తరచుగా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో గొప్ప మార్పు వస్తుందని నారాయణ పేర్కొన్నారు.

# హాయత్ నగర్ ల్ అంబులెన్స్ చోరీ .. హైవేపై సినిమా తరహాలో ఛేజింగ్

నగరంలో అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్చల్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు దొంగను పట్టుకోవడానికి హైదరాబాద్-విజయవాడ హైవేపై సినిమా తరహాలో ఛేజింగ్ చేశారు.




**హైదరాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో అంబులెన్స్ చోరీ చేసి ఓ దొంగ హల్చల్ చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని పట్టుకోవడానికి హైదరాబాద్-విజయవాడ హైవేపై సినిమా తరహాలో ఛేజింగ్ చేశారు. సూర్యాపేట వరకు వెంబడించి చివరకు పట్టుకున్నారు.హయత్నగర్ లో 108 వాహనాన్ని ఓ దొంగ చోరీ చేసి పరారయ్యాడు. అప్రమత్తమైన పోలీసులు అతడిని పట్టుకునేందుకు రంగంలోకి దిగారు. దీంతో అంబులెన్స్ సైరన్ మోగిస్తూ అతివేగంతో విజయవాడ వైపు పరారయ్యాడు. చిట్యాల వద్ద పట్టుకునేందుకు యత్నించగా.. ఓ వ్యక్తిని ఢీకొట్టాడు. అనంతరం కేతేపల్లి మండలం కోర్లపహాడ్ టోల్ గేట్ వద్ద గేట్ను ఢీకొట్టి వేగంగా ముందుకెళ్లాడు. టేకుమట్ల వద్ద రోడ్డుపై అడ్డంగా లారీలు పెట్టి పోలీసులు దొంగను పట్టుకున్నారు. నిందితుడిపై గతంలో పలు చోరీ కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.అంబులెన్స్ ఢీకొట్టిన ఘటనలో జాన్రెడ్డి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. అతడిని హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# ప్రజాపాలన విజయోత్సవాలు .. గవర్నర్, కేసీఆర్, కిషన్రెడ్డికి ఆహ్వానం



**హైదరాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్)** ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి, భారాస అధినేత కేసీఆర్ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్భవన్లో గవర్నర్ను, దిల్కుషా అతిథిగృహంలో కిషన్రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు. అనంతరం ఎర్రవెల్లికి వెళ్లి మాజీ సీఎం, భారాస అధినేత కేసీఆర్ను ఆహ్వానించారు. మంత్రి వెంట రాష్ట్ర ప్రభుత్వ ప్రొటోకాల్ సలహాదారుడు హర్కర వేణుగోపాల్, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ ఉన్నారు.

# దేశంలోనే ఇటువంటి మోసం ఎక్కడా జరిగి ఉండదు :ఆదిరెడ్డి వాసు

గత ఐదు సంవత్సరాలుగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు ఎన్నో అక్రమాలు చేశారని తెదేపా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించారు.



**రాజమహేంద్రవరం, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** గత ఐదు సంవత్సరాలుగా అధికారాన్ని అడ్డుపెట్టుకొని వైకాపా నేతలు ఎన్నో అక్రమాలు చేశారని తెదేపా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ఆరోపించారు.రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాని భరత్ చేసిన అక్రమాలు బయటికి వస-్తున్నాయనిచెప్పారు. గౌతమి కోఆపరేటివ్ సూపర్ బజార్కు చెందిన భూమిని అన్యాక్రాంతం చేశారనిఆరోపించారు. 11 సంవత్సరాల లీజు అగ్రిమెంట్ను 33 సంవత్సరాల సబ్ లీజుకు మార్చారన్నారు. దేశంలోనే ఇటువంటి మోసం ఎక్కడా జరిగి ఉండదని మండిపడ్డారు. కార్యవర్గాన్ని సైతం రద్దుచేసి అక్రమాలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామనితమ యకులను కూడా ప్రలోభాలకు గురిచేయాలని చూస్తున్నారన్నారు. నగరం నడిబొడ్డున రూ.5 కోట్ల విలువైన ఆస్తిని కొట్టేయాలని చూశారని చెప్పారు. కూటమిలోని నాయకులు ప్రజలతో మమేకం అవుతున్నారని వివరించారు. జగన్ అసెంబ్లీకి వస్తే బాగుంటుందని ఆదిరెడ్డి వాసు హితవు పలికారు.

# లగచర్ల దాడి కేసు .. పోలీసు కస్టడీకి పట్నం నరేందర్ రెడ్డి

లగచర్ల దాడి ఘటన కేసులో చర్లపల్లి జైలులో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు.



**వికారాబాద్, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** లగచర్ల దాడి ఘటన కేసులో చర్లపల్లి జైలులో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్రెడ్డి ని పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. జైలు నుంచి వికారాబాద్కు తరలించారు. ఆయనను ఇవాళ, రేపు విచారించనున్నారు.నరేందర్రెడ్డిని కస్టడీకి ఇవ్వాలని పోలీసులు కోరగా.. కొడంగల్ ప్రథమశ్రేణి న్యాయమూర్తి బి.శ్రీరామ్ విచారణ జరిపి రెండు రోజుల కస్టడీకి అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో శనివారం ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం 5 గంటల వరకు ఆయనను పోలీసులు ప్రశ్నించనున్నారు.

# కాకినాడ సెజ్ బాధితులకు న్యాయం చేయండి :సీఎంకు యనమల లేఖ

కాకినాడ సెజ్ బాధితులైన పేద బీసీ రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబుకు తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు.



**అమరావతి, డిసెంబర్ 07 , (రిపబ్లిక్ న్యూస్):** కాకినాడ సెజ్ బాధితులైన పేద బీసీ రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబు కు తెదేపా సీనియర్ నేత యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. కాకినాడ సెజ్లో చిన్న రైతులు, మత్స్యకారుల నుంచి భూములు కొనుగోలు చేసిన పెద్ద కంపెనీలు లాభపడ్డాయని తెలిపారు. కేవీరావు తక్కువ ధరకు సెజ్లో భూమిని కొనుగోలు చేసి జీఎంఆర్ సంస్థలకు రూ. వందల కోట్లకు విక్రయించారని, తరువాత వైకాపా అధినేత జగన్ బినామీ అయిన అరబిందోకు దాదాపు రూ.4వేల కోట్లకు అమ్మారని ఆరోపించారు. కాకినాడ పోర్టు ద్వారా లబ్ధి పొందిన వాటిల్లో దివీస్ కూడా ఒకటని యనమల రామకృష్ణుడు వెల్లడించారు. విద్యార్థులతో ముచ్చటించిన భూమిని కోల్పోవడంతోపాటు, సముద్ర, వాయు కాలుష్యం వల్ల పేదలైన బీసీ వర్గాలు ఈ వ్యవహారంలో తీవ్రంగా నష్టపోయాయని యనమల తెలిపారు. సెజ్ కోసం దాదాపు 10వేల ఎకరాలు కోల్పోయిన వీరి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కోన అటవీవాసులకు అనుకూలంగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించకుంటే, వారు సమస్యల కోసం నిరంతరం పోరాడాల్సి వస్తుందన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే చెన్నైలోని ఎన్జీటీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఏపీ పొల్యూషన్ బోర్డులకు లేఖలు రాశానని యనమల వెల్లడించారు. పేదల నుంచి తక్కువ ధరకు బలవంతంగా భూములు కొనుగోలు చేసింది వైకాపా నేతలేనని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వంలోని మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు రైతుల్ని మోసం చేసిన వారిలో ఉన్నారని తెలిపారు. సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం ఆ భూములను అసలు రైతులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కబ్జా భూములు కావడంతో అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయవచ్చన్నారు.

# 'పుష్ప2'కు సపోర్ట్ చేసిన జాన్వీకపూర్ .. వారికి కౌంటర్ ఇస్తూ రిప్లై

**'పుష్ప2' వల్ల 'ఇంటర్ స్టెల్లార్ రీరిలీజ్ వాయిదా పడిందంటూ వస్తోన్న రూమర్స్పై జాన్వీ కపూర్ స్పందించారు. మనల్ని మనం తక్కువ చేసుకుంటున్నామన్నారు.**



ప్రపంచవ్యాప్తంగా అల్లు అర్జున్ 'పుష్ప2' సత్తా చాటుతోంది. విడుదలైన ప్రతిచోటా భారీ ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంటోంది. అయితే ఈ చిత్రానికి ఎక్కువ థియేటర్లు కేటాయించడంపై ఉత్తరాదిన కొందరు అసహనం వ్యక్తంచేస్తున్నారు. 'పుష్ప2' కారణంగా హాలీవుడ్ హిట్ మూవీ 'ఇంటర్లార్' రీ రిలీజ్ వాయిదా పడిందని విమర్శిస్తూ పోస్టు పెడుతున్నారు. ఈ అంశంపై జాన్వీ కపూర్ స్పందించారు.సినీప్రియులకు ఎంతో ఇష్టమైన సినిమాల్లో 'ఇంటర్ స్టెల్లార్ ఒకటి. క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో ఈ చిత్రం 2014లో విడుదలైంది. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా రీరిలీజ్ చేయాలని భావించారు. అయితే ఎక్కువ శాతం ఐమాక్స్ 'పుష్ప2' ఉండడంతో దీని రీరిలీజ్ను ఇండియాలో వాయిదా వేశారు. దీంతో కొందరు 'పుష్ప2'కు ఎక్కువ థియేటర్ లు ఇచ్చారంటూ విమర్శించడం ప్రారంభించారు. ఈ విషయంపై సోషల్మీడియాలో ఓ మీమ్స్ పేజ్ పోస్ట్ పెట్టింది. దీనికి జాన్వీకపూర్ రిప్లై ఇస్తూ 'పుష్ప2సకు "'పుష్ప2' కూడా సినిమానే కదా.. ఎందుకు మరొకదానితో దీన్ని పోలుస్తూ తక్కువ చేస్తున్నారు. మీరు ఏదైతే హాలీవుడ్ సినిమాను సపోర్ట్ చేస్తున్నారో.. వారే మన సినిమాలపై ప్రశంసలు కురిపిస్తున్నారు. కానీ.. మనం మాత్రం మన చిత్రాలను తక్కువ చేసుకుంటూ మనల్ని మనమే అవమానించుకుంటూ ఉండిపోతున్నాం. ఇలాంటివి చూసినప్పుడు బాధగా ఉంటుంది' అని పేర్కొన్నారు. తెలుగు సినిమాకు జాన్వీ మద్దతివ్వడం చూసి ప్రేక్షకులు ఆమెను ప్రశంసిస్తున్నారు. ధైర్యంగా సమాధానం చెప్పారంటూ కామెంట్స్ చేస్తున్నారు.ఇక జాన్వీ 'దేవర'తో తెలుగు తెరకు పరిచయమైన విషయం తెలిసిందే. ఆ సినిమాతో హిట్ను తన ఖాతాలో వేసుకున్నారు. ప్రస్తుతం రామ్చరణ్– బుచ్చిబాబు కాంబోలో రానున్న చిత్రంలో హీరోయిన్గా నటిస్తున్నారు. 'ఆర్సీ 16' పేరుతో ఇది ప్రచారంలో ఉంది. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి 'పెద్ది' అనే టైటిల్ పెట్టనున్నట్లు టాక్.

# ఇద్దరు పిల్లలు చాలు
## .. కుటుంబమే నా బలం నాగచైతన్య



తనకు ఒకరిద్దరు పిల్లలు చాలని, చిన్నతనంలో తాను గడిపిన మధుర క్షణాలన్నీ వాళ్లతో తిరిగి పొందాలని సినీ నటుడు నాగచైతన్య అన్నారు. శోభితతో ఆయన వివాహం వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో రానా వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న టాక్ షోలో తన ఫ్యామిలీ, సినీ లైఫ్ గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు."జీవితంలో నువ్వు సంతోషంగా ఉంటే విజయం సాధించినట్టే. మామూలుగా ఒక సినిమా చేస్తాం. అది బాగా ఆడుతుంది. కలెక్షన్లు కూడా బాగా వస్తాయి. చాలా రోజులు ఆడుతుంది. నా దృష్టిలో అది నిజమైన విజయం కాదు. మన తెలివితో ఒక స్క్రిప్ట్ ఎంచుకొంటాం. మన నిర్ణయాన్ని నిజం చేస్తూ ఆ సినిమా విజయం సాధిస్తే, అదీ అసలైన సక్సెస్. కుటుంబమే నా లైఫ్.. అది లేకుండా నా జీవితాన్ని చూసుకోలేను "నాకు 50 ఏళ్లు వయసు వచ్చేసరికి పిల్లలతో సంతోషంగా ఉండాలని అనుకుంటున్నా. (మధ్యలో రానా కలగజేసుకుని ఏంటి.. వెంకీమామలా ముగ్గురు, నలుగురు కావాలా) ఒకరిద్దరు చాలు. వెంకీమామది పెద్ద కుటుంబం. నాకు కొడుకు పుడితే వాడిని రేస్ ట్రాక్కు తీసుకెళ్తా. కూతురు పుడితే, తనకు ఎలాంటి హాబీలు ఉంటాయో వాటిని గుర్తించి ప్రోత్సహిస్తా. నాకు వాళ్లతో ఎక్కువ సమయం గడపాలని ఉంది. మనం చిన్నప్పుడు పిల్లలుగా కొన్ని క్షణాలు ఎంజాయ్ చేశాం. ఆ క్షణాలను వాళ్లతో కలిసి మళ్లీ ఆస్వాదించాలని ఉంది"



# అత్యాచారం కేసులో నటుడి అరెస్ట్ .. గంటల్లోనే బెయిల్

**అత్యాచార కేసులో అరెస్టయిన మలయాళ నటుడు సిద్ధిఖీ బెయిల్పై విడుదలయ్యారు. గంటల వ్యవధిలోనే ఆయనకు బెయిల్ వచ్చింది.**





అత్యాచార కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాలయాళ నటుడు సిద్ధిఖీని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, గంటల వ్యవధిలోనే ఆయనకు బెయిల్ రావడం గమనార్హం. ఈ కేసు విచారణ నిమిత్తం శుక్రవారం ఆయన దర్యాప్తు సంస్థ ఎదుట హాజరయ్యారు ఈక్రమంలోనే నటుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపర్చారు. అక్కడ ఆయనకు బెయిల్ లభించడంతో సిద్ధిఖీ విడుదలయ్యారు. నవంబర్లో సుప్రీంకోర్టు ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. బెయిల్ గడువు ముగియడంతో సిద్ధిఖీని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్ట్ సినిమా ఇండస్ట్రీతో పాటుమలయాళ సినీ రంగంలో మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందికర పరిస్థితులపై జస్టిస్ హేమ కమిటీ సిద్ధం చేసిన రిపోర్ట్ ఆ పరిశ్రమను కుదిపేస్తోంది. అక్కడి దర్శక నిర్మాతలను ఉద్దేశించి పలువురు నటీమణులు ఆరోపణలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఆ పరిశ్రమకు చెందిన ప్రముఖ నటుడు, నిర్మాత సిద్ధిఖీపై నటి రేవతి సంపత్ పదునైన ఆరోపణలు చేశారు. 2016లో తిర–ువనంతపురంలోని ప్రభుత్వ హెూటల్లో లో సిద్ధిఖీ తనపై అత్యాచారానికి పాల్పడ్డాడని ఇటీవల ఫిర్యాదు చేశారు.

# చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1792 :** భారతదేశంలో పోలీసు వ్యవస్థను ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టింది.
- **1856 :** వితంతు పునర్వివాహ చట్టం అమలు లోకి వచ్చిన త–రువాత, మొదటి వివాహం ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగింది.
- **1921 :** ప్రముఖ భారత ఆధ్యాత్మిక గురువు ప్రముఖ్ స్వామీ మహరాజ్ జననం ( మ.2016).
- **1941 :** హవాయిలోని అమెరికా నావికా స్థావరం పెర్ల్ నౌకాశ్రయం పైన ఇంపీరియల్ జపనీస్ నేవీ ఎయిర్ సర్వీస్ దాడి.
- **1946 :** ఐక్యరాజ్యసమితి అధికారిక చిహ్నాన్ని ఆమోదించారు.
- **1949 :** భారత సాయుధ దళాల పతాక దినోత్సవం
- **1980 :** ఇంగ్లీష్ ప్రొఫెషనల్ ఫుట్‌బాల్ ఆటగాడు జాన్ టెర్రీ జననం.
- **1996 :** అంతర్జాతీయ పౌర విమానయాన దినోత్సవం
- **2013 :** తెలుగు సినిమా హాస్యనటుడు ధర్మవరపు సుబ్రహ్మణ్యం మరణం (జ.1960) (చిత్రంలో)


ఈస్ట్ ఇండియా కంపెనీ


ఈశ్వర్ చంద్ర


మహారాజ్


డా. బి.ఆర్.అంబేద్కర్


నిరుపమ రావు


ఎయిర్ సర్వీస్ దాడి.


సుబ్రహ్మణ్యం



# సిరాజ్.. షోయబ్ కాదు
## .. భువనేశ్వర్ కుమారే ఫాస్టెస్ట్ బౌలర్!

**భువనేశ్వర్ కుమార్ కచ్చితత్వానికి మారు పేరు. అదే సమయంలో నిలకడగా 135 కి.మీ. వేగంతో బంతులు వేసే బౌలర్. కానీ అతడు 200౦ కి.మీ. స్పీడ్తో బంతిని విసిరాడంటే నమ్ముతారా? కానీ, ఇలా కూడా ఓసారి జరిగింది.**




ఆస్ట్రేలియాతో రెండో టెస్టులో భారత పేసర్ మహ్మద్ సిరాజ్ ఓ ఘనత సాధించాడు. అయితే, అది పొరపాటుగా నమోదుకావడంతో రికార్డు మాత్రం దక్కలేదు. కానీ, సోషల్ మీడియాలో వైరల్గా మారింది. సిరాజ్ వేసిన బంతి ఏకంగా 181.6 కి.మీ. వేగంతో దూసుకెళ్లినట్లు స్పీడ్ గన్ చూపించింది. సాంకేతిక తప్పిదంతో అలా కనిపించింది. ఇలాంటి అనుభవమే గతంలో భారత వెటరన్ పేసర్ భువనేశ్వర్కుమార్కూ ఎదురైంది. అతడు వేసిన ఓ ఓవర్లో 201 కి.మీ, 208 కి.మీ, వేగంతో వేసినట్లు స్పీడన్ చూపించడం గమనార్హం. ఐర్లాండ్ 2022లో జరిగిన మ్యాచ్లో ఈ సంఘటన చోటు చేసుకుంది. అక్కడా స్పీడ్ గన్ పొరపాటుగా చూపించింది.

# మీ భార్యభర్తల బంధంలో బంధువుల జోక్యం ఎక్కువైందా..? ఈ చిట్కాలతో వారికి బ్రేకులు వేయండి..


రిలేషన్ షిప్స్





భార్యభర్తల బంధం ఎంతో ప్రత్యేకం. ఇలాంటి బంధంలో మూడో వ్యక్తి జోక్యం ఉండకూడదు. అయితే, ఈ రోజుల్లో భార్యభర్తల బంధంలో బంధువుల జోక్యం ఎక్కువ అవుతుంది. సాధారణంగా మన కుటుంబం అని పిలుచుకునే వ్యక్తులు తమ హద్దుల్ని మర్చిపోయి మీ దంపతుల బంధంలోకి ప్రవేశించడం ప్రారంభిస్తారు. భార్యభర్తల బంధంలో బంధువుల జోక్యం ఏ మాత్రం ఆమోదయోగ్యమైనది కాదు. ఏదో సలహాలిస్తే సరిపోతుంది. అంతేకానీ.. అతిగా జోక్యం చేసుకుంటే చాలా లేనిపోని గొడవలు మీ మధ్య వస్తాయి. అలా అని బంధువుల ఉద్దేశాలు చెడ్డవని కాదు. మరీ వ్యక్తిగతంగా ఒకరి బంధంలో తొంగి చూడకూడదు. ఇలాంటప్పుడు మీరు తెలివిగా వ్యవహరించాలి. కొన్ని స్మార్ట్ చిట్కాల ద్వారా మీ భార్యభర్తల బంధంలో బంధువుల జోక్యాన్ని తగ్గించవచ్చు.

## సరిహద్దులు నిర్ణయించండి..



బంధువులకు ముందుగా భార్యభర్తల మధ్య అంశాలు లేదా నిర్ణయాలు పూర్తిగా వ్యక్తిగతమైనవి అని స్పష్టంగా చెప్పండి. అయితే, ఒక విషయం మాత్రం గుర్తించుకోండి. వాళ్లు చెడుగా భావించకుండా ప్రేమ, గౌరవంతో ఈ పని చేయండి. బంధువులు మీ భార్యభర్తల గురించి ఏదైనా గుచ్చి గుచ్చి అడిగితే.. మేం అలాంటి విషయాల్ని ఎవరితోనూ పంచుకోం అని మర్యాదగా చెప్పండి. బంధువులకు లేదా కుటుంబ సభ్యులకు మర్యాదగా ' మీ ఆందోళనను నేను అర్థం చేసుకున్నాను. అయితే మీరు ఎలాంటి టెన్షన్ పడవద్దు. ఈ విషయాన్ని నేను చూసుకోగలను' అని చెప్పండి. సరిహద్దుల్ని సెట్ చేయడం సంబంధంలో సమతుల్యతను కాపాడుతుంది.

## అభిప్రాయాల్ని ప్రశాంతంగా వ్యక్తపర్చండి..

చాలా సార్లు బయటి వ్యక్తి లేదా బంధువు మన వ్యక్తిగత విషయాల్లో జోక్యం చేసుకున్నప్పుడు కోపం వస్తుంది. దీంతో.. మనం వాదనకు దిగుతాం. అయితే, ఇలా చేస్తే బంధుత్వాల మధ్య రగడ ఏర్పడవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో మీరు మొదట ఓపికగా ఉండాలి. ఎవరైనా మీ దంపతుల మధ్య పదే పదే అడ్డుపడుతుంటే చిరాకు పడాల్సిన పనిలేదు. ఎందుకంటే ఇలా చేయడం వల్ల పరిస్థితి మరింత దిగజారవచ్చు. ప్రశాంతంగా ఉండి స్పందించడం చాలా మంచిది. నవ్వుతోనే బంధువుల జోక్యానికి చెక్ పెట్టండి.

## అర్థం చేసుకోవడం ముఖ్యం..



జీవితంలో ఎలా నిర్ణయాలు తీసుకోవాలో లేదా ఏమి చేయాలో మీకు సలహా ఇచ్చే బంధువులు మీ చుట్టూ ఉంటారు. కానీ ప్రతి వ్యక్తి ప్రతిసారీ మీ జీవితంలో జోక్యం చేసుకోవడం తగదు. ప్రతిసారీ అవతలి వ్యక్తి చెప్పింది పట్టించుకోకపోవడం కూడా మంచిది కాదు. ఒక విషయం గుర్తించుకోండి.. అవతలి వ్యక్తి మీ మంచి కోరుకుంటున్నాడా లేదా.. మీ మధ్య గొడవ పెట్టడానికి ట్రై చేస్తున్నాడా అని గమనించాలి. ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు.. వారి ఉద్దేశం ఏంటో మీరు కచ్చితంగా అర్థం చేసుకోవాలి. వారి భావాల్ని సరిగ్గా అర్థం చేసుకుంటే.. వాతావరణ సానుకూలంగా ఉంటుంది







## తెలివిగా టాపిక్ మార్చండి..



బంధువులు మీ వ్యక్తిగత విషయాలపై పదే పదే ఎక్కువ ఆసక్తి చూపుతుంటే.. ఆ అంశాన్ని ప్రేమగా మార్చడానికి ప్రయత్నించండి. వారు మాట్లాడుతున్నప్పుడు టాపిక్ డైవర్ట్ చేయండి. చాలా సార్లు టాపిక్ డైవర్ట్ చేయడం వల్ల వారికి మీ భావం అర్థమవుతుంది. దీంతో వాళ్లు జోక్యం చేసుకోవడం కూడా తగ్గుతుంది. ఇలా కొన్ని విషయాల్ని తెలివితో నివారించవచ్చు. దీంతో.. మీ జీవితం సులభతరం చేసుకోవచ్చు.



## కుటుంబంలోని మరో వ్యక్తి సాయం తీసుకోండి..



మీ భార్యభర్తల బంధంలో ఏ బంధువు జోక్యం ఎక్కువగా ఉంటే.. కుటుంబంలోని మరొక వ్యక్తి హెల్ప్ తీసుకోండి. ఒక బంధువు చెబుతుంది కరెక్టా లేదా తప్పా అని మరో రిలేటివ్‌ని అడగండి. వారి అభిప్రాయం మీకు హెల్ప్ కావచ్చు. ఉదాహరణకు అత్త గారు లేదా మామ గారి మితిమీరిన జోక్యంతో మీకు సమస్య ఉంటే.. ఇతర బంధువుల హెల్ప్ తీసుకుని సమస్యను పరిష్కరించుకోండి. నమ్మకమైన వ్యక్తులు ఎవరికైనా అవసరం. అలాంటి వ్యక్తులు మీ వైపు ఉంటే.. ప్రతి పరిస్థితిలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. కొంచెం ఓపిక, చురుకుదనం, విషయాలపై అవగాహన ఉంటే ఇలాంటి సమస్యల నుంచి బయటపడవచ్చు.

**గమనిక..**

ఇది సోషల్ సమాచారం మాత్రమే. కొన్ని అధ్యయనాలు, సంబంధిత నిపుణుల ప్రకారం ఈ వివరాలు అందించాం. వ్యక్తుల మానసిక ప్రవర్తన, పరిస్థితుల్ని బట్టి ఫలితాలుంటాయి. ఇది ఎవర్ని ఉద్దేశించినది కాదని పాఠకులు గమనించాలి. సమయం తెలుగు ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు.

